న్యూస్-9 ®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
వికారాబాద్
శుక్రవారం | 17 అక్టోబర్ | 2025 | పేజీలు - 03

# పోషణ మాసం కార్యక్రమం ఘనంగా ముగింపు.

- కాంగ్రెస్‌లోకి 200 మంది నాయకులు, కార్యకర్తలు చేరిక.
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ జైత్రయాత్ర!







జైనూర్, అక్టోబర్ 16 (న్యూస్ 9): మండలంలోని జైనూర్ మార్కెట్‌యార్డ్ వద్ద గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం చివరి రోజు సామూహిక శ్రీమంతాల వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఇంద్రగారియారుల అధ్యక్షత వహించగా, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ గారు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. సిడిపిఓ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు అంగన్వాడీ సెంటర్, జీపీ, సెక్టార్, మండల స్థాయిల్లో పోషణ మాసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పోషకాహారం ప్రాముఖ్యత, పరిశుభ్రత, త్రాగునీటి వినియోగం, స్థానికంగా దొరికే ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతిరోజూ ఆహార వైవిధ్యత పాటించాల్సిన అవసరాన్ని సూచించారు. ఒకే రకమైన ఆహారానికి బదులుగా పప్పులు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లను ఆహారంలో చేర్చుకోవాలని తెలిపారు. జైనూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ మద్యం, మత్తుమందు, గుట్కా వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రజలను కోరారు. మహిళలు అన్ని విషయాల్లో అవగాహన పెంపొందించుకోవాలని, అంగన్వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఎంపీడీవో సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లకు అవసరమైన టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ కనెక్షన్ వంటి అవసరాలు ఉంటే అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైస్ ఎంపీపీ చీర్లే లక్ష్మణ్ యాదవ్ గారు అంగన్వాడీ టీచర్లు గ్రామాల్లో అవగాహన కల్పించడం ప్రశంసనీయం అన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ గారు గర్భిణీలు ప్రారంభ దశలోనే అంగన్వాడీ లేదా సబ్ సెంటర్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, అవసరమైన మందులు వైద్యుల సలహాతో మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రజిత, సోంబాయి, తలసేమియా డిస్టిక్ కోఆర్డినేటర్ వెంకటేష్, పోషణ అభియాన్ డిస్టిక్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 20 మంది గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించి చీరసారాలు అందజేశారు. చివరగా పోషణ మాసం ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసింది.


# ఇచ్చుకో పుచ్చుకో దంచుకో!!

- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా.
- నాలుగు ట్రాక్టర్ల ఇసుక కు.
- 2 రోజులపాటు పర్మిషన్.
- రోజుకు 5 నుంచి 8 ట్రాక్టర్ల రవాణా.
- ట్రాక్టర్లను అడ్డుకున్న పాత తాండూరు వాసులు.
- లెక్క చేయని అధికార యంత్రాంగం.
- లబ్ధిదారులకు అందని ఇసుక మరి ఎక్కడికి వెళ్తుంది?
- పర్మిషన్ ఆ పేరు మీద డంపింగ్ మరో దగ్గర..



వికారాబాద్ జిల్లా, న్యూస్ 9: తాండూరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పేర్లతో అక్రమ ఇసుక రవాణా చేసే వారికి పెద్ద పండుగ గా మారింది. గురువారం ఒకే రోజు పాత తాండూరు కగ్నా నది నుంచి సుమారు 50 నుంచి 60 ట్రాక్టర్లు ఇసుక రవాణా జరిగింది. ఈ క్రమంలో అక్కడికి వెళ్లిన స్థానికులు, విలేకరులు ఇసుక ట్రాక్టర్ల ఇసుక రవాణా తీరును పరిశీలించగా ప్రతి ఒక్కరూ తమకు ఇందిరమ్మ ఇళ్ల పేరు మీద ఉన్న ఇసుక రవాణా పర్మిషన్లను ఫోన్ లో చూపిస్తున్నారు. ఆ పర్మిషన్ లెటర్ లో 2 ట్రాక్టర్ల ఇసుక రవాణాకు ,4 టాక్టర్లకు ఇసుక రవాణా కు 2 రోజులపాటు నది నుంచి ఇసుకను తరలించేందుకు ట్రాక్టర్ నంబర్, ట్రాలీ నెంబర్ ను పొందుపరిచి జారీ చేశారు. అయితే ఇందిరమ్మ ఇళ్లు మొత్తం గ్రామ పరిధిలో కొనసాగుతుంటే ఇసుక ట్రాక్టర్ల లో ఉన్న ఇసుక మాత్రం తాండూరు పట్టణంలో కొనసాగుతున్న పలు నిర్మాణాల ముందు ,డంపింగ్ యార్డ్ లలో ఇసుక నిల్వలు కనిపిస్తున్నాయి. ఇలా రోజుకు రెండు ట్రాక్టర్ల కాకుండా అక్రమంగా రెండు రోజులలో సుమారు 5 నుంచి 10 ట్రాక్టర్లను ఒక్కొక్క వ్యక్తి అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ విషయం పై ప్రభుత్వ యంత్రాంగ అధికారులు కూడా దృష్టి పెట్టడం లేదు, దీంతో ఇసుక అక్రమార్కుల కు ఇచ్చుకో- పుచ్చుకో- దంచుకో అన్నట్లుగా వ్యవహారం నడుస్తున్నట్లుగా తెలుస్తుంది. మరి ఇంత ఇసుకగా నది నుంచి బయటికి వస్తె ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అయ్యాయో ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు లెక్కలు చెప్పాలని పలువురు విమర్శిస్తున్నారు.




PROCEEDINGS OF THE TAHSILDAR, TANDUR MANDAL VIKARABAD DISTRICT

## కలెక్టర్ ఆదేశాలతో యాలాల మండలం లో ఇసుక రీచ్ పాయింట్స్ లను పరిశీలించిన డీపీవో జయసుధ.

యాలాల.న్యూస్ 9: వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం డీపీవో జయసుధ మరియు రెవెన్యూ శాఖ, మిషన్ భగీరథ,జీయలజిస్ట్, మైన్స్, ఇరిగేషన్, ఎంపీడీఓ శాఖ లతో కలిసి యాలాల మండలం లో ఇసుక రీచ్ పాయింట్స్ గుర్తించడానికి కోకట్, బెన్నూర్ వాగు, సంగేమ్ ఖుర్దు, గోవిందరావు పేట్, విశ్వనాథ్ పూర్ వాగు దేవనూరు వాగు లలో కమిటీ సభ్యులు అందరూ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో జయసుధ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి అవసరమయ్యే వరకు లబ్ధిదారులకు ఇసుక రవాణా పాయింట్స్ ను గుర్తించి కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఇసుక రీచ్ లను పరిశీలించిన వారిలో డీపీవో జయసుధ, తో పాటు యాలాల తహసీల్దార్ వెంకట స్వామీ, ఎంపీడీఓ పుష్పలీల, ఎంపీవో యాదయ్య, మిషన్ భగీరథ ఈఈ రవికుమార్, ఏ ఈ ప్రభాకర్ రావు, జియాలజిస్ట్ వజీరుద్దీన్, మైన్స్ డిపార్ట్మెంట్ నుండి రాయల్టీ ఇన్స్పెక్టర్ నిర్మల, ఆర్. ఐ. లు వేణు, శివచరణ్, తదితరులు పాల్గొన్నారు.





## కార్యకర్త ల అభిప్రాయం ప్రకారం డీసీసీ అధ్యక్షుడి ఎంపిక.

యాలాల. న్యూస్ 9: సంఘటన్ సృజన్ అభియాన్ క్రింద గురువారం యాలాల బషీరాబాద్ మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ పదవికి నాయకుల కార్యకర్తల అభిప్రాయం విడివిడిగా పార్టీ పరిశీలకుడు సూరజ్ సింగ్ ఠాకూర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇంతకు ముందు సీల్డ్ కవర్ లో అధ్యక్షుల పేర్లు ఉండేవని ఈ పద్ధతి ని మార్చి కార్యకర్తల అభిప్రాయం ప్రకారం అధ్యక్షుల ఎన్నిక జరుగుతుందని అన్నారు. అలాగే పార్టీ బలపర్చడం లో ప్రతీ కార్యకర్త పాత్ర ఎంతో ఉందని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సవివరంగా తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశం లో డీసీసీ అధ్యక్ష పదవి ఆశించే అభ్యర్థులు పరిశీలకుడికి తమ తమ దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్, యాలాల మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, యాలాల సహకార సంఘం అధ్యక్షులు సురేందర్ రెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీధర్, రవి గౌడ్, ధారా సింగ్, డాక్టర్ సంపత్ కుమార్, రాకేష్ మహారాజ్, ఉత్తమ్ చంద్, పార్టీ బీ. సీ. సెల్ అధ్యక్షులు అమృతయ్య, సంగేమ్ హన్మంతు, యువజన అధ్యక్షులు వీరేశం, భీమ్ శెట్టి అనీల్ కుమార్, అక్బర్ బాబా, మహిపాల్, ప్రవీణ్ కుమార్ యాలాల బషీరాబాద్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## విభేదాలకు తావులేకుండా కరీంనగర్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక ఉంటుంది.

### - ఏఐసీసీ అబ్జర్వర్ మానె శ్రీనివాస్.


- అధ్యక్షుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది: టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



కరీంనగర్, అక్టోబర్ 16 న్యూస్ 9: కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకానికి సంబంధించి జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ మానె శ్రీనివాస్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు మరియు జిల్లా సమన్వయకర్త ఆత్రం సుగుణక్క, సమన్వయకర్త చిట్ట సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, “జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుంది. ఏఐసీసీ అధిష్టానం పర్యవేక్షణలో, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి నిర్ణయం తీసుకుంటాం” అని తెలిపారు. ప్రతి కార్యకర్తతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు ఆమె వివరించారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే పార్టీగా కాంగ్రెస్ నిలుస్తుందని చెప్పారు. ఏఐసీసీ అబ్జర్వర్ మానె శ్రీనివాస్ మాట్లాడుతూ, “విభేదాలకు తావులేకుండా, బ్లాక్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయాలను సేకరించి తుది నిర్ణయం తీసుకుంటాం” అని స్పష్టం చేశారు.– జారీ చేసిన వారు: కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రెస్ నోట్ – కరీంనగర్.

## మద్యానికి అలవాటు పడి వ్యక ఆత్మ హత్య.

యాలాల. న్యూస్ 9: వికారాబాద్ జిల్లా యాలాల మండలం కోకట్ గ్రామానికి చెందిన బ్యాగరి రమేష్ అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినాడు. యాలాల ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కోకట్ గ్రామానికి చెందిన బ్యాగరి రమేష్ అనే వ్యక్తి తన భార్య తనను వదిలి పుట్టింటికి వెళ్లిందని మద్యానికి బానిసై ఎటువంటి పని చేయకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. మద్యం త్రాగడానికి డబ్బులు లేక తీవ్ర మనస్తాపం చెంది ఈ నెల 15 న రాత్రి తన పశువుల కొట్టం లో ఉరి వేసుకుని చనిపోయాడని తెలిపారు. ఇట్టి విషయమై తన కుమారుడి మరణం పై ఎటువంటి అనుమానం లేదని రమేష్ తల్లి యశోద పోలీసులకు తెలిపింది ఈ విషయమై తల్లీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతామని యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపాడు.



# గుట్టలపై మట్టి రాబంధులు.

- అక్రమ మట్టి తవ్వకాలు పట్టించుకోని అధికారులు.
- దళితుల ప్రభుత్వం లావుని పట్ట భూములో యదేచ్ఛగా తవ్వకాలు.
- స్థానికులు ఎన్ని పిర్యాదు చేస్తున్న పట్టించుకునే నాథుడే లేదు....?
- ప్రకృతి సంపదను కరేన్సీగా మారుస్తున్న అక్రమార్కులు.
- పట్టపగలు జేసీబీలతో తవ్వకాలు.. టిప్పర్లలో తరలింపు.
- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు.
- చట్టపరమైన చర్యలు తీసుకోవాలి బిజెపి డిమాండ్.









**వికారాబాద్ జిల్లా బ్యూరో, న్యూస్ 9 ప్రతినిధి:** ఇష్టనుసారంగా అక్రమ మట్టి తవ్వకాలు తాండూరు నియోజకవర్గంలో జోరుగా కొనసాగుతున్నాయి తాండూర్ మండలంలోని అంతారం గ్రామ శివారులో నేషనల్ హైవే కాంట్రాక్టర్లు అనుమతులు ఉన్నాయంటూ, ప్రభుత్వా అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల్లో అక్రమతవ్వకాలు,కొనసాగిస్తున్నారు. అసైన్మెంట్ భూ పేద దళితుల భూ యజమానులను బెదిరించి అక్రమ మట్టి తవ్వకాలను జరిపి వందలాది చొప్పున లారీలలో తరలిస్తున్నారు. భూ నిర్వాసితులు లారీలను అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు. అసైన్మెంట్ భూ యజమానుల తెలిపిన వివరాల ప్రకారం. తాండూరు మండలం అంతారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 58, 2 లలో నిరుపేదైన దళితులకు ప్రభుత్వం లావణ్య పట్ట భూములను కేటాయించింది. సాగు చేసుకుంటున్నా రైతులను కొందరు వ్యక్తులు తల దూర్చుకొని అక్రమ మట్టి తవ్వకాలకు ప్రోత్సహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే వందలాది లారీల మట్టిలను తరలించి కాంట్రాక్టర్ సొమ్ము చేసుకుంటున్నప్పటికీ అడ్డుకోవలసిన అధికారులు వత్తాసు పలుకుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ విషయమై మండల తాసిల్దార్ తారాసింగ్ కు వివరణ కోరగా తనకు వచ్చిన దరఖాస్తులను అధికారులకు పంపడం జరిగింది తప్ప ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. ఇదే విషయమై తాండూరు మైనింగ్ శాఖ ఏడి సత్యనారాయణను వివరణ కోరగా ఆ సర్వే నంబర్లలో తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. భూ నిర్వాసితులను భయపెట్టి మట్టి తవ్వకాలను చేపట్టి లారీలలో తరలిస్తుండగా భయాందోళనకు గురైన భూ నిర్వాసితులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం కావాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదుల చేశారు. గుట్టలపై మట్టి రాబంధులు తాండూరు మండల పరిదిలో అంతారం గ్రామాల్లో ఉన్న కొండలు, గుట్టలు క్రమేపి మాయమవుతున్నాయి. ఆక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా మట్టి త్వకాలు చేపడుతున్నారు. గ్రామస్తులు ఎంత మొర పెట్టుకున్న మట్టి రాబంధులు మాత్రం వెనుకడుగు వెయడం లేదు. స్థానికులు ఎన్ని పిర్యాదు చేస్తున్న పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. మట్టి దందా చేస్తున్న అక్రమార్కులు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి. ఎం చేసుకుంటారో చేసుకోండి, ఎం రాసు కుంటారో రాసుకుంటారో రాసుకోండి. మా దందా మా త్రం అపేది లేదని తేల్చి చెబుతు తమ దందాను కొనసా గిస్తున్నారు. గతంలో ఎప్పుడు ఇంత బరితెగింపుగా దందా ఎవరు చేయలేరని పలువురు ఆరోపిస్తున్నారు. చాటుకో మాటుకో, నయానో, భయానో కొద్దిపాటిగా మట్టి దందా చేసిన ఇప్పుడు మాత్రం మాకు అడ్డు ఎవ రని బరితెగించి మరి మట్టి తవ్వకాలు జరుపుతన్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మట్టి తవ్వకాలకు నామమాత్రపు అనుమతులు తీసుకుంటూ బారీ యం త్రాలతో తవ్వకాలు జరపుతున్నారు. అనుమతులు గోరంత ఉంటే కొండంత మట్టిని తవ్వుతున్నారు. అక్రమా ర్కుల మట్టి తవ్వకాలతో ఆయా గ్రామాల్లో ఉన్న కొండలు, గుట్టలు అనవాల్లు లేకుండా పోతున్నాయని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. పట్టపగలే గుట్టలు మాయం.. మట్టిదందా చేస్తున్న అక్రమార్కులు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి. ఎం చేసుకుంటారో చేసుకోండి, ఎం రాసు కుంటారో రాసుకుంటారో రాసుకోండి. మా దందా మా త్రం అపేది లేదని తేల్చి చెబుతు తమ దందాను కొనసా గిస్తున్నారు. గతంలో ఎప్పుడు ఇంత బరితెగింపుగా దందా ఎవరు చేయలేరని పలువురు ఆరోపిస్తున్నారు. చాటుకో మాటుకో, నయానో, భయానో కొద్దిపాటిగా మట్టి దందా చేసిన ఇప్పుడు మాత్రం మాకు అడ్డు లేదు,మండల పరదిలోని గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులతో పట్టణానికి చెందిన మరో ఇద్దరు ముగ్గురు వ్యక్తులు మట్టి దందా చేస్తున్నట్లు ఆరోపణలు న్నాయి. ఈ మట్టి వ్యాపారులు ఎక్స్కవేటర్, జేసిబీ, టిప్పర్ల యాజమానులు మట్టి దందాకు పాల్పడుతు. న్నారు. తాహసిల్దార్ నుండి ఎన్వోసీ గాని భూ గర్భ, గనుల శాఖ అనుమతులు గాని సర్వేయర్ పరిశీలన, భౌతిక పరిమాణం నిర్ధారణ, సీనారైజ్ చార్జీల చెల్లింపు లేకుండానే మట్టిని తరలిస్తున్నారు. అయినా సంబంది త శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం పై పలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయగ్రామాల్లో ఉ న్న గుట్టలు పోయి గుంతలు ఏర్పడి వర్షాలతో అవి కుంటలను తలపిస్తున్నాయి. మండలంలో మట్టి దందా దోచుకున్నోళ్లకు దోచుకున్నంత అన్న దోరణిలో కొనసాగుతుంది. కనీసం టాస్క్ ఫోర్స్ అధికారులైన స్పందించి మట్టి దందాను అరికట్టి ప్రకృతి సంపదను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి– బిజెపి నాయకుల డిమాండ్ .నియోజకవర్గం లో ఉన్న ఖనిజ సంపదను అక్రమంగా దోచుకెళ్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. తాండూరు మండలం అంతారం గ్రామ శివారులో గల దళితుల అసైన్మెంట్ భూమి నందు ఎర్ర మట్టి అక్రమ తవ్వకాల లను పరిశీలించినట్లుగా తెలిపారు. ఈ మేరకు సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ అసైన్మెంట్ భూములో విచ్చలవిడిగా ఎర్రమట్టిని తోడేశారు ఈ విషయాన్ని నేరుగా జిల్లా కలెక్టర్ జైన్ కు ఫోన్ ద్వారా అక్రమంగా తోడేస్తున్న ఎర్రమట్టి తవ్వకాలకు పై మాట్లాడి వివరించినట్లుగా తెలిపారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములలో పై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి దీనికి సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులు రాజకీయ పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.